

# GVMC e-Newsletter

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation*
*- March 2017*

## స్వచ్ఛ భారత్ మిషన్  స్వచ్ఛ విశాఖకు హెచ్‌పిసిల్ రూ.5 కోట్లు వితరణ

- కమిషనర్ హరినారాయణన్

- హెచ్.పి.సి.ఎల్ రూ.5 కోట్లను స్వచ్ఛ విశాఖకు జివియంసితో ఒప్పందం
- నగర స్వచ్ఛత,పాఠశాలల అభివృద్ధికి వినియోగించాలి
- కంపేక్టర్ వాహనం, కంపేక్టర్‌బిన్లు, 200 పాఠశాలల్లో హేండ్‌వాష్
- ఆరోగ్యం, విద్యరంగాలలో వినియోగించాలని నిర్ణయం
- హెచ్ పి.సి ఎల్ ను అభినందించిన కమిషనర్
- హెచ్.పి.సి.ఎల్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఇతర సంస్థలకు విజ్ఞప్తి

స్వచ్ఛభారత్ మిషన్ - స్వచ్ఛ విశాఖకు జివియంసి నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహించడానికి హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ రూ.5 కోట్లతో వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికి  జివియంసితో శుక్రవారం ఒప్పందం కుదుర్చుకొన్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు.  జివియంసి నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలకు ఉపయోగకరంగా పండేలా ఒక కంపాక్టర్ వాహనం, 300 కంపేక్టర్ బిన్లు, 200 మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థులు చేతులు పరిశుభ్రం చేసుకోనే హేండ్ వాష్ ఎక్విప్‌మెంట్ తదితరాలు ఉన్నాయి.  వితరణ హెచ్‌పిసిఎల్, నిర్వహణ జివియంసి చేయాలని ఒప్పందం జరిగి ఒప్పంద పత్రాలను హెచ్.పి.సి.ఎల్ డిప్యూటి జనరల్ మేనేజర్ ఎస్.రాజారావు మరియు జివియంసి కమిషనర్ హరినారాయణన్ మార్చుకోవడం జరిగింది.

కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ సి.యస్.ఆర్ డి.జియం జకీర్ హుస్సేన్ మొల్ల, సీనియర్ మేనేజర్ సర్వేష్ కె. సింగ్, అజయ్‌స్వాం, పి.ఆర్.సీనియర్ మేనేజర్ యు.యస్.శర్మ, డిజియం కేశవబ్ బెనర్జీ, సి.ర్.యం రాజ్‌దీప్ ఘోష్, జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి  తదితరులు పాల్గొన్నారు.



***Delegates attending the Workshop on URBAN OBSERVATORIES UNDER UK INDIA JOINT NETWORK ON SUSTAINABLE CITIES.***

## 8 నుండి 12 వరకు విశాఖ మ్యూజియంలో ఆర్ట్ ఎగ్జిబిషన్

- కమిషనర్ హరినారాయణన్

- విశాఖ మ్యూజియం, ఏ.పి.ఉమెన్ ఆర్టిస్ట్స్ సొసైటీలు సంయుక్తంగా ఆర్ట్ ఎగ్జిబిషన్ మరియు పెయింటింగ్ క్యాంపును ఐదు రోజులపాటు మార్చి 8 నుండి 12 వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మార్చి 8వ తేది ఉదయం 10.30 గంటలకు ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తారు. ఉదయం 11 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు బుధ, గురు వారాలలో మ్యూజియంలో ఆర్ట్ ఎగ్జిబిషన్ తెరచి ఉంచుతారు. శనివారం మరియు ఆదివారాలలో మధ్యహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరచి ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం సెలవు దినమైనందున మ్యూజియం తెరచి ఉంచరు. కావున ప్రజలు ఆర్ట్ ఎగ్జిబిషన్ సందర్శించవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు.

## పత్రికాప్రకటన

## సమాచారసేకరణ-విశ్లేషణతో స్మార్ట్ సిటీల అభివృద్ధి

-విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఛైర్మన్ యం.టి.క్రిష్ణబాబు

- స్మార్ట్ సిటీ ఎంపిక సమయంలో జివియంసి విజయం
- ప్రాధాన్యతల అవగాహనకు దోహదం
- సక్రమ ప్రణాళిక, ఫలితం, సమాచారం, డేటాలదే కీలకం
- డైనమిక్ అండ్ ప్రొగ్రెసివ్ సిటీగా విశాఖ ఖ్యాతి
- ప్రజలలో అవగాహన పెంపొందించడంలో దోహదం
- పరిశుభ్రత, రక్షిత నగరంగా విశాఖ

-విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు ప్రాధానాంశాల జాబితా రూపకల్పన చేయాలి

సమాచార సేకరణ - విశ్లేషణలు స్మార్ట్ సిటీల అభివృద్ధికి దోహదపడతాయని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఛైర్మన్ యం.టి.క్రిష్ణబాబు అభిప్రాయపడ్డారు. స్థానిక దసపల్లా హెూటల్ సమావేశమందిరంలో యు.కె.ఇండియా సంయుక్తంగా నిర్వహించిన విశాఖపట్నం అర్బన్అబ్జర్వేటరీ వర్క్షాపుకు ఆయన మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోపన్యాసంగావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్సిటీ ఎంపిక పోటీ సమయంలో అందరిని చైతన్యవంతం, భాగస్వాములను చేసి ప్రాధాన్యతల స్థిరీకరణ ద్వారా 8వ స్థానం పొందినట్లు గుర్తు చేశారు. అభివృద్ధికి సమాచార సేకరణ, నిల్వ, విశ్లేషణలు ఎంతో ముఖ్యమైనవిగా పేర్కొన్నారు.

సక్రమ ప్రణాళికతో ఫలితాలు సాధించడానికి సమాచారం, డేటాలే కీలకంగా అభివర్ణించారు. స్మార్ట్ సిటీగా స్వచ్ఛవిశాఖగా రూపొందిన విశాఖ డైనమిక్ ప్రొగ్రెసివ్ సిటీగా పేర్కొన్నారు. విశాఖపట్నం అర్బన్ అబ్జర్వేటరీ వర్క్షాపు ద్వారా మరిన్ని ఉత్తమ అంశాల ద్వారా నగర అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడానికి ఉపకరించేలా రూపొందించాలని హితవు పలికారు. పరిశుభ్రత, రక్షిత నగరంగా ఖ్యాతివహించిన విశాఖలో విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు, ఐ.టి.సంస్థలు నగర ప్రాధాన్యతలను గుర్తించి జాబితా రూపకల్పన చేయడానికి యు.కె.ఇండియా భాగస్వామ్యం దోహదపడుతుందని అభిలషించారు.వుడా వైస్ ఛైర్మన్ - ఇన్ఛార్జి జివియంసి కమిషనర్ డా.టి.బాబురావు నాయుడు మాట్లాడుతూ పూర్తి సమన్వయంతో ప్రభుత్వ, పట్టణ ప్రాధాన్యతలను, అర్బన్ ఇండికేటర్స్ను అంచనా వేయాలని పేర్కొన్నారు. సమర్థవంతమైన డేటా, పట్టణ ప్రణాళికల అమలు ద్వారా అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ చీఫ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆనంద్ అయ్యర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పట్టణాలలో 9 మిషన్లను నిర్వహిస్తూ పేదల జీవనోపాధులు పెంపొందించడానికి చర్యలు తీసుకొంటున్నట్లు వెల్లడించారు. సిటీ ప్రాంతాలలో డేటా సేకరణ, నిర్వహణ, విశ్లేషణకు, వార్షిక స్టేట్ ఫ్ ది సిటీ రిపోర్టుల తయారు, డేటాడేష్ బోర్డుల ఏర్పాటు, నిర్వహణ ద్వారా, అవకాశాలను షేర్ చేసుకోడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

యు.కె.ఇండియా నెట్ వర్క్ ప్రిన్సిపాల్ ఇన్వేస్టిగేటర్ ప్రొఫెసర్ మైకేల్ క్లార్క్‌మాట్లాడుతూ డిజిటల్లీ ఎనేబుల్డ్ అర్బన్ సస్టయిన్ బులిటీ లక్ష్యం, న్యూకేజిల్, బ్రిస్టల్ నగరాలలో అభివృద్ధి అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ గావించారు. కన్సల్టెంట్ విశాల్ కుంద్రామాట్లాడుతూ విశాఖనగరం ప్రత్యేకమైనదిగా, విశిష్టమైన నగరంగా అభివర్ణించారు. రెండున్నర సంవత్సరాలుగా స్మార్ట్‌సిటీ రూపకల్పన, అభివృద్ధి అంశాలపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. శతశాతం ఎల్.ఇ.డిలైట్లతో 40 శాతం విద్యుత్ ఆదా చేసిన నగరం దేశంలోనే విశాఖ ప్రథమస్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. మెడికల్ టూరిజం హబ్‌గా, ఆన్‌లైన్, సోషల్ మీడియా, ఏప్స్ ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా అభివర్ణించారు. అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్, స్వచ్ఛ నగరంగా, సాంఘిక, సాంస్కృతిక వారసత్వ నగరంగా అన్నింటా ప్రగతి సాధిస్తున్న నగరమని పేర్కొన్నారు. విశాఖ నగర అభివృద్ధి, భవిష్యత్ అభివృద్ధిలో డేటా, కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్‌లు ఉపయోగకరమైనవిగా వెల్లడించారు.

తొలుత విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఛైర్మన్ యం.టి.క్రిష్ణబాబు వర్క్‌షాపును జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. జివియంసి పి.డి యుసిడి డి.శ్రీనివాసన్ స్వాగతం పలికి, కార్యక్రమాలను నిర్వహించారు. వర్క్‌షాపులో జివియంసి, వుడా, పోర్ట్‌ట్రస్ట్, ఏ.యు, సి.ఐ.ఐ తదితర సంస్థలుకు చెందిన అధికారులు, యు.కె.ప్రతినిధి డా.సేనియా బున్తియా, ఐ.ఐ.టి ముంబాయి డైరక్టర్ డా.ప్రదీప్త బెనర్జీ, ఐఐటి హైదరాబాద్ ప్రతినిధులు డా.ఫణీంద్ర, డా.సతీష్‌కుమార్ లు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం - నగరఅభివృద్ధిపై దృష్టి సారించండి

-జివియంసి కమిషనర్ (పూ.అ.భా) డా,,.టి.బాబురావునాయుడు

నగర ప్రజల ఆరోగ్యం- అభివృద్ధిపై అధికారులు, సిబ్బంది దృష్టి సారించలని జివియంసి కమిషనర్ (పూర్తి అదనపు బాధ్యతలు) డా.టి.బాబురావు నాయుడు పేర్కొన్నారు. కమిషనర్ ఛాంబర్‌లో శుక్రవారం ఆయన హెచ్.ఓ.డి లతో, జోనల్ కమిషనర్లతో సమావేశమైనారు. జివియంసిలో పరిపాలనా, అభివృద్ధిని పూర్వపుస్థాయిలో నిర్వహించాలని పేర్కొన్నారు. కమిషనర్ వ్యక్తిగత కారణాల వలన సెలవుపై వెళ్ళినందున తనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. నగర అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజారోగ్యం అంశాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఉత్తమ సేవలందించాలని అభిలషించారు. నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు.

సమావేశంలో అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, యస్ యస్ వర్మ, ఎన్ మోహనరావు, ఎగ్జమినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, చీఫ్ ఇంజనీర్ డా.బి.జయరామిరెడ్డి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, ఏఫ్.ఏ.ఓ సి.హెచ్ ప్రసాదరావు, కార్యదర్శి బాపిరాజు, డిసిఆర్ వి.రవీంద్ర, యస్.ఇలు ఆనందరావు, వేణుగోపాల్, మరియన్న, డిసిపి సురేష్, అందరు జోనల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## మార్చి 31 లోగా ఆస్తి పన్ను చెల్లించండి
## మీ ఇంటి వద్దే - మీ పన్నులు చెల్లించండి

- అదనపు కమిషనర్ (ఫైనాన్స్) యస్.యస్. వర్మ

- 31 లోగా ఆస్తిపన్ను చెల్లించండి
- 2016-17 రెండవ అర్ధ సంవత్సరం ఆస్తి పన్ను చెల్లించాలి
- మీ ఇంటి వద్దనే డిజిటల్ పద్ధతిలో చెల్లించండి
- 8008615500 మరియు 8008612200 నెంబర్లకు ఫోన్ చేయండి
- ఏనీ ఇ.యం.ఐ ప్రతినిధులకు చెల్లించండి

జివియంసికి 2016-17 రెండవ అర్ధ సంవత్సరం ఆస్తిపన్ను, నీటి పన్నుల, ట్రేడ్ లైసెన్స్ పన్నులను మార్చి 31 వ తేదీలోగా చెల్లించాలని అదనపు కమిషనర్ (ఫైనాన్స్) యస్.యస్ వర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2016-17 రెండవ అర్ధ సంవత్సర ఆస్తిపన్ను లను మీ ఇంటి వద్దనే డిజిటల్ పద్ధతిలో చెల్లించవచ్చునని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ నెంబర్లు 8008615500/ 8008612200 కు ఫోన్ చేస్తే ఏ.పి. ఇ.పి.డి.సి.ఎల్ సంస్థకు చెందిన ఎనీ ఇ.యం.ఐ ప్రతినిధులు మీ ఇంటి వద్దకు వచ్చి పన్నులను స్వీకరించి రశీదు అందజేయడంతో బాటు మీ మొబైల్ నెంబరుకు యస్.యం.యస్ పంపిస్తారని వెల్లడించారు. బిల్లులు చెల్లించడానికి ఆయా కేంద్రాలకు వెళ్ళడానికి శ్రమ, క్యూలు కు అవకాశం లేకుండా మీ ఇంటి వద్దే మీ యొక్క బిల్లులు/ పన్నులు చెల్లించవచ్చునని పేర్కొన్నారు. కావున జివియంసి కి చెందిన వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సమాచారాన్ని సక్రమంగా సకాలంలో అందజేయండి

-అదనపు కమిషనర్(జనరల్) అప్పిలేట్ అధికారి జివివియస్ మూర్తి

సమాచార హక్కు చట్టం క్రింద అడిగిన సమాచారాన్ని నిబంధనల మేరకు సక్రమంగా, సకాలంలో అందజేయాలని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) అప్పిలేట్ అధికారి జివివియస్ మూర్తి పేర్కొన్నారు. తన ఛాంబర్‌లో సమాచార హక్కు చట్టం క్రింద వచ్చిన అప్పీళ్ళను మంగళవారంఆయన పరిశీలించి పరిష్కరించారు. అదేవిధంగా అప్పీళ్ళకు సంబంధిత పి.ఐ.ఓ (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి / హెచ్ ఓ డి) లు హాజరు కావాలని పేర్కొన్నారు. మొత్తం 30 అప్పీళ్ళకు గాను 15 అప్పీళ్ళను పరిశీలించి పరిష్కరించారు. సమాచార హక్కు చట్టం కార్యకర్త కె.యస్.ఎన్ పట్నాయక్ అప్పీళ్ళ వివరాలను వివరించారు. ఆర్.టి.ఐ.సెక్షన్ క్లర్క్ లక్ష్మణరావు నిర్వహించారు. పి.డి యుసిడి శ్రీనివాసన్, డి.యస్.ఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుండి ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల ఉత్పత్తి, అమ్మకం, పంపిణీ దారులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

-అదనపు కమిషనర్(జనరల్) జివివియస్ మూర్తి

- ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల ఉత్పత్తి దారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంస్థలో రిజిస్ట్రేషన్ చేయించాలి
- ఏప్రిల్ 1 నుండి డీలర్లు, అమ్మకం, పంపిణీ దారులు జివియంసిలో రిజిస్ట్రేషన్ చేయించాలి
- 50 మైక్రాన్ల కంటే తక్కువ రకం సంచులు వినియోగించరాదు
- నెలకు రూ.4000 లేదా సంవత్సరానికి రూ.48000 ఫీజు
- కేంద్ర ప్రభుత్వ నిర్దేశము, సూచనల ప్రకారం తప్పనిసరి

జివియంసి పరిధిలో ఏప్రిల్ ఒకటవ తేది నుండి ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల ఉత్పత్తి, అమ్మకం పంపిణిదారులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల ఉత్పత్తి, పంపిణీ, అమ్మకం దారులు, జోనల్ కమిషనర్లు, ప్రజారోగ్య సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సూచనలు, ఆదేశం ప్రకారం ప్లాస్టిక్ సంచుల ఉత్పత్తిదారులు ఏపి పొల్యూషన్ బోర్డ్ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా అమ్మకం దారులు, పంపిణీ దారులు జివియంసి ప్రజారోగ్యశాఖ వద్ద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని స్పష్టం చేశారు. నెలకు రూ.4000 లేదా సంవత్సరానికి రూ.48,000 రిజిస్ట్రేషన్ ఫీజుగా చెల్లించవలసి ఉంటుందని వెల్లడించారు. 50 మైక్రాన్లు కంటే తక్కువ రకం ప్లాస్టిక్ సంచులు వినియోగించరాదని పేర్కొన్నారు. సదరు సూచనలు, ఆదేశములు పాటించకుంటే జరిమాన/ చర్యలు తీసుకొంటారని వెల్లడించారు. విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా రూపొందించడానికి అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, శానిటరీ సూపర్‌వైజర్లు,ఇన్‌స్పెక్టర్లు, ప్లాస్టిక్ ఉత్పత్తి, పంపిణిదారులు పాల్గొన్నారు.



**<u>విశ్రాంత జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా కొనసాగాలి</u>**

- అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి

జివిఎంసికి చెందిన పి.ఎస్.ఎన్. మూర్తి వర్క్ ఇన్‌స్పెక్టర్, సి.హెచ్ శామ్యూల్ పి.హెచ్ వర్కర్‌లు పదవీ విరమణ సందర్భంగా అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి తన ఛాంబర్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో చెప్పిన పనిని సకాలంలో నిర్వహించే వారని, విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందారని ప్రశంసించారు. విశ్రాంత జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా కొనసాగాలని అభిలషించారు. కార్యక్రమానికి సంయుక్త కార్యదర్శి గొండు సీతారాం స్వాగతం పలికారు. అనంతరం పదవి విరమణ చేసిన వారికి తగురీతిన సన్మానించారు. కార్యక్రమంలో సి.యం.ఓ.హెచ్ డా.ఎ.హేమంత్, జి.వి.కుమార్, కె.అప్పారావు (చిన్న) కె.యల్లయ్య, డి.పోలరావు తదితరులు పాల్గొన్నారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in